మేయర్ ఆకస్మిక తనిఖీలు

పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచాలి • శేరిలింగంపల్లి, మియాపూర్‌లో పర్యటన



మయూరినగర్‌లో పార్కును పరిశీలిస్తున్న మేయర్, ఎమ్మెల్యే, కార్పొరేటర్ శ్రీకాంత్ తదితరులు



నల్లగండ్ల మార్కెట్‌లో..

శేరిలింగంపల్లి/మియాపూర్: ప్రభుత్వం నగరం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ప్రతిరోజూ ఎప్పటికప్పుడు చెత్తను తరలించి రోడ్లు శుభ్రం చేయాలని, పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపర్చాలని ఆదేశించారు. మంగళవారం మేయర్ శేరిలింగంపల్లి, మియాపూర్ డివిజన్లలో పర్యటించారు. ఆమె వెంట పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఉన్నారు. నాలాలు, చెరువులు, రైల్వే అండర్‌బ్రిడ్జి, నల్లగండ్ల మార్కెట్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యంపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్‌యాదవ్, జీహెచ్‌ఎంసీ అధికారులు ఉన్నారు.

ఆర్‌యూబీ పనులకు మరో రూ.2 కోట్లు మంజూరు చేస్తాం

లింగంపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జిని మేయర్ పరిశీలించారు. వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అండర్ బ్రిడ్జి వద్ద బాక్స్‌కల్వర్ట్, వరద నీటి కాలువ నిర్మాణం కోసం మరో రూ.2 కోట్లు అవసరమని ఎమ్మెల్యే గాంధీ, అధికారులు ఆమె దృష్టికి తేగా మంజూరు చేస్తానన్నారు. అనంతరం నల్లగండ్ల కూరగాయల మార్కెట్‌లో షెడ్ల మరమ్మతు, ప్రహరీగోడ ఎత్తు పెంపు, ఇతర సౌకర్యాల గురించి తెలుపగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ గుల్‌మొహర్‌పార్కు సిగ్నల్ వద్ద ట్రాఫిక్ సమస్యను ఆమె దృష్టికి తేగా రోడ్డు విస్తరణ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఆ తర్వాత జోనల్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన ప్రధాన రహదారి విస్తరణ పనులను ఆమె పరిశీలించారు.

మియాపూర్‌లో చెరువులు, నాలాల పరిశీలన

మియాపూర్‌లోని మయూరినగర్ పార్కు, మక్తమహబూబ్‌పేట్ చెరువు, పటేల్ చెరువు నాలాను పరిశీలించారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త, మురుగును చూసి మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుల తరబడి చెత్త పేరుకుపోయినా ఎందుకు తొలగించ లేదని అసహనం వ్యక్తం చేశారు. అలాగే మయూరినగర్ పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మక్త చెరువు చుట్టూ చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, డీసీ ముకుందరెడ్డి, ఈఎన్‌సీ భాస్కర్, ఎస్‌సీ శంకర్, ఈఈ దుర్గాప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు 'సాక్షి' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మూసాపేట: మూసాపేటలోని కేపీఎం గ్రౌండ్‌లో 'సాక్షి' దినపత్రిక ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభం కానున్నాయి. ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేస్తారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఇతర వివరాలకు 9705348167, 9010014344 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



నరేందర్ రెడ్డి

ఆల్విన్‌కాలనీ: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధర్నా పేరుతో బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దాడిని ఆయన ఖండించారు. ఎవరైనా ప్రశించి మాట్లాడితే దాడులు చేయించడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలన్నారు.

బీజేపీ నేత దిష్టిబొమ్మ దహనం



ఆంజనేయ నగర్ చౌరస్తాలో రమేష్ బిదురి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మూసాపేట: కేరళలోని వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు రమేష్ బిధురిని వెంటనే ఆ పార్టీ నాయకులు సస్పెండ్ చేయాలని యువజన కాంగ్రెస్ కూకట్‌పల్లి అధ్యక్షులు ఎండీ సలీం డిమాండ్ చేశారు. మంగళవారం ఆంజనేయ నగర్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మోయిజ్, హమీర్, చందు, హర్షద్, స్వామి, ప్రణీతి, జుబ్బేర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

బాలానగర్ ఏసీపీ హనుమంతరావు



సీసీ టీవీ కెమెరాలను ప్రారంభించిన ఏసీపీ హనుమంతరావు తదితరులు

బాలానగర్: కాలనీల్లో, ఆయా ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బాలానగర్ ఏసీపీ హనుమంతరావు అన్నారు. బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజు కాలనీ ఇంటి యజమానులకు సీసీ టీవీ కెమెరాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సీఐ నర్సింహారాజుతో కలిసి బేతస్థా ప్రార్థన మందిరంలో సీసీ టీవీ కెమెరాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటి యజమాని సీసీ టీవీ వ్యవస్థను ఏర్పాటు చేసి భద్రతను మెరుగుపర్చుకోవాలని సూచించారు. అనంతరం సీఐ నర్సింహారాజు మాట్లాడుతూ.. అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే డయల్ 100 లేదా 9490617444 నెంబర్‌లకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో రవికృష్ణ, గోపాల్, సత్యపాల్, కిషోర్ కుమార్, పరంజ్యోతి, బెంజమిన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు అందేలా కృషి



కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేస్తున్న కాలనీ వాసులు

మోతీనగర్: ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు అందేలా కృషి చేస్తానని కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్‌లో మంగళవారం మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్‌తో కలిసి పర్యటించారు. అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ నసీర్, శివరాజ్, మల్లికార్జున్, జాఫర్, ఇస్మాయిల్, గుడ్డు, వాహెబ్, బషీర్, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ధర్నా

కేపీహెచ్‌బీకాలనీ: బేసిక్, హెచ్‌ఆర్‌ఏ, డీఏ, 3 శాతం వార్షిక పెరుగుదలతో కూడిన జీతాలు ఇవ్వాలని జేఎన్‌టీయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్నామన్నారు. దేశ, విదేశాల్లో అత్యున్నత విద్యా సంస్థల్లో విద్యనభ్యసించి అత్యున్నత విద్యార్హతలను కలిగియున్నా తమకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్నామని, ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ధర్నాలో హైదరాబాద్, సుల్తాన్‌పూర్, జగిత్యాల యూనిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొని ఇన్‌చార్జి విసి బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నవీన్‌కుమార్, దశరథం, సురేష్ నాయక్, సాయిచంద్ర, రమేష్, కల్యాణి, భవాని, వంశీరెడ్డి పాల్గొన్నారు.



ఇన్‌చార్జి వీసీకి వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

క్షత్రియ సమాజ్ కేలండర్ ఆవిష్కరణ



కేలండర్ ఆవిష్కరిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి క్షత్రియ సమాజ్ రూపొందించిన ఆంగ్ల నూతన సంవత్సర కేలండర్‌ను పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు హనుమంతరావు, నాయకులు సంజీవరెడ్డి, చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆస్‌బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్, ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షులు కె. హనుమంతరావు, నాయకులు రామకృష్ణారెడ్డి, రాజయ్య, గోపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్‌లో రూ.61.50 లక్షల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం పీఏసీ చైర్మన్ గాంధీ శంకుస్థాపన చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు శ్రీరామ్ నగర్ కాలనీలో రూ.20.30 లక్షల వ్యయంతో, హెచ్‌యంటీ హిల్‌లో రూ. 20.20 లక్షల వ్యయంతో, సమత నగర్ కాలనీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్ద రూ. 21 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

బాలలకు అండగా నిలుద్దాం

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో బాలల రక్షణకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) రాధికా గుప్తా కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. 14 సంవత్సరాల లోపు ఉన్న బాలలను వివిధ పారిశ్రామిక వాడల్లో కార్మికులుగా పని చేయించినా లేదా భిక్షాటన చేయించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఇందులో డీఎంహెచ్‌ఓ డాక్టర్ రఘునాథ్‌స్వామి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ రామ్మోహన్, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ నాగమణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎండీ ఇంతియాజ్ రహీం, రెవెన్యూ, పోలీసు అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సభ్యులు, చైల్డ్ లైన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే



సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ పరిధిలోని కేటీఆర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌లో లబ్ధిదారుల వివరాలు పొందుపర్చడం జరుగుతుందన్నారు. సొంత స్థలం, రేకుల షెడ్డు ఉన్న ఇళ్లు ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేసి, వారు స్లాబ్ ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, జిల్లా గణేష్, పోశెట్టి గౌడ్, వెంకటేష్, షకీల్ మున్నా, నరసింహులు, గౌస్, యాకుబ్, ఇస్మాయిల్, నాయక్, సీట ముస్తఫా, సౌందర్య, కృష్ణవేణి, వనజ, మున్నీ, లలిత, వరలక్ష్మి, అరుణ కుమారి, మంజుల, శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులందరికీ ఇళ్లు కేటాయించాలి



ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానందనగర్ డివిజన్‌లోని రిక్షాపుల్లర్స్ కాలనీ, రామకృష్ణనగర్‌లలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి మంగళవారం పరిశీలించారు. అదే విధంగా కాలనీలో శానిటేషన్, సీవరేజ్, ఎలక్ట్రికల్, పలు సమస్యలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు సర్వే చేసే డేటాలో చాలా వరకు లేవన్నారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ వాల్ దగ్గర లీకేజీ అవుతుందని, వీలైనంత త్వరగా మరమ్మతులు చేయించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సీఓ పాపాగౌడ్, విద్యుత్ ఏఈ పీరునాయక్, వాటర్‌వర్క్స్ మేనేజర్ ప్రియాంక, కాలనీల సభ్యులు గిరిబాబు, మాచర్ల భద్రయ్య, లింగయ్య, కృష్ణ, మల్లేష్, మధు, ప్రవీణ్, జగదీష్ గౌడ్, మాధవి రెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి కాలువ పనుల పరిశీలన

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు, హోలిస్టిక్ హాస్పిటల్ వద్ద చేపడుతున్న వరద నీటి కాలువ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ కాలనీల్లో ప్రాధాన్యత ప్రకారం సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, వాటర్‌వర్క్స్ ఇన్‌చార్జి డీజీఎం శంషేర్, మేనేజర్ ప్రశాంతి, నాయకులు పాల్గొన్నారు.



హోలిస్టిక్ హాస్పిటల్ వద్ద పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మోతీనగర్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాకేష్ గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఎస్‌బీఐ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కైత్లాపూర్ ఫ్లైఓవర్ ప్రాంతంలో, బ్యాంక్ కాలనీ, ఆర్‌ఆర్‌ఆర్ బార్ అండ్ రెస్టారెంట్, తండా ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఆల్విన్‌కాలనీ: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. అడ్డగుట్ట ఫీడర్ పరిధిలో, 33/11కేవీ హెచ్‌ఎంటీ హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వెస్టర్న్ హిల్స్, అడ్డగుట్ట రోడ్డు నంబర్ 1 నుంచి 7 వరకు, అదే విధంగా 11కేవీ పద్మావతి ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పద్మావతి నగర్, కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్డు, కళా మందిర్ రోడ్డు, భాగ్యనగర్‌లో 11కేవీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అడ్డగుట్ట, శ్రీరాంనగర్, ఆదిత్యానగర్, వెస్టర్న్ హిల్స్, ఫేజ్ 2, శ్రీనివాసం అపార్టుమెంట్, హెచ్‌ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జలవాయు విహార్, ఆదిత్యానగర్, ప్రగతినగర్ రోడ్డు, శ్రీరాం నగర్, సాయి ప్రశాంత్ నగర్, సాయి ప్రశాంత్ నగర్, సాయి కృష్ణ నగర్, శుభోదయా కాలనీ, భాగ్యనగర్ ఫేజ్ 1, అర్జున్ థియేటర్ రోడ్డు, జయనగర్, అరుణ సొసైటీ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

నేడు అల్లాపూర్ డివిజన్‌లో మేయర్ పర్యటన

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లో బుధవారం ఉదయం 7 గంటల నుంచి మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ సబిహా బేగం పర్యటించనున్నారు. ఖుబా మజీద్ స్ట్రాంగ్ వాటర్ డ్రైన్, రాజీవ్‌గాంధీ నగర్ ఎంఎం ఫంక్షన్ హాల్, సఫ్దర్‌నగర్ ఈ బ్లాక్ భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు ప్రాంతాలను వారు పరిశీలించనున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



ర్యాలీ నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మూసాపేట: మూసాపేటలో సే నో టు డ్రగ్స్ అంటూ యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు అమీర్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ మొయిజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎండీ సలీం మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎండీ అరీఫ్, సాయి ప్రణతి, అర్షద్ సోను, దొడ్డి రంగస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ వ్యాన్ డ్రైవర్స్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. మంగళవారం అసోసియేషన్ ప్రతినిధులు ఆయన నివాసంలో కలిసి సమస్యలను వివరించారు. యూనియన్ కార్యాలయాన్ని నిర్మించి ఇవ్వాలని, ఇళ్లులేని డ్రైవర్లకు ఇళ్లను ఇప్పించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను అందించడంలో డ్రైవర్లకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అనంతరం కార్పొరేటర్‌ను ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో గడప నర్సింహులు, శంకర్, రవి, చిత్తారి, నాగేష్, శంకర్‌గౌడ్, వినోద్‌రెడ్డి, సతీష్, యాదగిరి, శ్రీరామ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలపై చర్యలు తీసుకోవాలని వినతి



కేపీహెచ్‌బీకాలనీ: సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు జేఎన్‌టీయూహెచ్ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. వీడియో రికార్డింగ్ ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ సిటీ సెక్రటరీ పృథ్వీ, విభాగ్ కన్వీనర్ శ్రీనాథ్, యూనివర్సిటీల రాష్ట్ర కో కన్వీనర్ నాగరాజ్ యాదవ్, టెక్నికల్ సెల్ కన్వీనర్ ప్రశాంత్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మనీష పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న సీఐ ముత్తు తదితరులు

మూసాపేట: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ సీఐ ముత్తు అన్నారు. కూకట్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే నష్టాలు, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జంప్ చేయడం వల్ల కలిగే ఇబ్బందుల గురించి ఆడియో, వీడియోల ద్వారా విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే డ్రైవింగ్ చేయాలన్నారు. జీబ్రా క్రాసింగ్ వద్ద చూసుకొని డ్రైవింగ్ చేయాలని, అతి వేగం ప్రమాదకరమని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లులు మాల్‌లో సంక్రాంతి ఆఫర్లు



ఆన్ సేల్ టీషర్ట్ ఆవిష్కరిస్తున్న మాల్ మేనేజర్ హర్షన్ తదితరులు

మూసాపేట: హైదరాబాద్ కూకట్‌పల్లిలోని లులు మాల్ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. మంగళవారం లులు ఆన్ సేల్ టీషర్ట్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల్ మేనేజర్ హర్షన్ మాట్లాడుతూ.. 9 నుంచి 12వ తేదీ వరకు ఆఫర్ కొనసాగుతుందన్నారు. మాల్‌లో లభించే నిత్యావసర సరుకులపై 50 శాతం డిస్కౌంట్ అందిస్తామని తెలిపారు. 1999 బిల్‌పై లక్కీ డ్రా ఉందని, డ్రాలో ద్విచక్ర వాహనాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాల్ జనరల్ మేనేజర్ విమేష్, ఫణి మార్కెటింగ్ డైరెక్టర్, మాల్ మార్కెటింగ్ మేనేజర్ విక్రం ఆదిత్య, అసిస్టెంట్ మేనేజర్ డిజిటల్ మార్కెటింగ్ అఖిల్ సమ్ తదితరులు పాల్గొన్నారు.